బోధనలో సాంకేతికతను జోడించాలి:డిఈవో

విశాలాంధ్ర-రాయచోటి:బోధనలో నూతనత్వం కోసం సాంకేతికతను జోడించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ప్రిన్సిపల్ సెక్రెటరీ వెబెక్స్ మీటింగ్ కు హాజరయ్యారు. ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ డిజిటల్ విద్యా విధానం వలన బోధనతోపాటు అభ్యసనం కూడా సులభం అవుతుందన్నారు. అందుకోసం ప్రభుత్వం అందించిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు ట్యాబ్ లను వినియోగించే సమయం ఎక్కువగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 6, మార్చి 2024 | 8 పేజీలు

రికార్డు స్థాయిలో ఇంటి పట్టాలు పంపిణీ:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాల వారికి రికార్డు స్థాయిలో ఇంటి పట్టాలు పంపిణీ చేశామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం చిట్వేల్ ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రేషన్ చేసిన స్థలాల హక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాల పై అన్ని హక్కులు లభిస్తాయన్నారు.పేదలకు ఇచ్చిన స్థలాలకు గత ప్రభుత్వాలు డి పట్టాలు ఇచ్చేవని, వాటిపై పూర్తి హక్కులు లేకపోవడంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడే వారన్నారు. పేదల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తొలిసారిగా వారికి హక్కుల ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలు అందజేస్తున్నామన్నారు. 10 సంవత్సరాలు తర్వాత ఈ పట్టా (కన్వేయన్స్ డీడ్స్) ఆటోమేటిక్ గా సేల్ డీడ్ గా మారుతుందన్నారు. గడువు తీరిన తరువాత తహశీల్దార్ నుంచి నిరభ్యంతర పత్రం అవసరం ఉండదన్నారు. కన్వేయన్స్ డీడ్స్ సేల్ డీడ్ గా మారాక దాన్ని ప్రైవేట్ పట్టా మాదిరిగా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ పట్టాపై బ్యాంకుల నుండి రుణాలు పొందే అవకాశం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి, ఎంపిపి చంద్ర, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మలిశెట్టి వెంకటరమణ, తహశీల్దార్ జ్ఞానేశ్వరి, ఎంపిడిఓ రంగారావు, డైరెక్టర్ లింగం లక్ష్మీకర్, సర్పంచులు, ఎంపిటిసి లు లబ్ధిదారులు, వాలంటీర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధిని సాధించడంలో

సామాజిక ఆర్థిక అంశాలపైన అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రభుత్వ పురుషుల కళాశాలలోని జంతు శాస్త్ర శాఖ మరియు గ్లోబల్ ఫౌండేషన్ వారికి సంయుక్త ఆధ్వర్యంలో వన్ డే ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ సోషియో ఎకనామిక్ రిలయన్స్ ఇన్ సైన్స్ సోషల్ సైన్స్ అండ్ కామర్స్ టువర్డ్స్ సస్టైనబులిటీ అనే అంశం మీద అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సులను నిర్వహించటం వలన ప్రపంచంలోనే ప్రసిద్ధ పరిశోధనల గురించి తెలుసుకోవటానికి అధ్యాపకులకు మరియు విద్యార్థులకు దోహదపడుతుందని తెలియజేశారు. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో సుస్థిర అభివృద్ధిని సాధించడానికి సామాజిక ఆర్థిక అంశాలు ఏ విధంగా ఉపయోగపడతాయి అనే అంశాలను ఈ అంతర్జాతీయ సదస్సులో వివిధ శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకోవచ్చని తెలియజేశారు. సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి రవి శేఖర్ మాట్లాడుతూ 2047 సంవత్సరానికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో ఉండటానికి అధ్యాపకులు మరియు విద్యార్థులు అలాగే శాస్త్రవేత్తల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవటానికి ఇటువంటి కార్యశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. కార్యక్రమంలో మొదటి కీనోట్ స్పీకర్ గా శాలిస్బరీ యూనివర్సిటీ అమెరికా నుండి ప్రొఫెసర్ ప్రవీణ్ సప్తర్షి మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధిలో ఆర్థిక అంశాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఆర్థిక అభివృద్ధి అనేది సామాజిక అభివృద్ధిని సాధించటంలో అడ్డంకిగా ఉండకూడదని తెలియజేశారు. రెండవ కీనోట్ స్పీకర్ గా సౌత్ కొరియా కి చెందినటువంటి గుడాకే మాట్లాడుతూ ఆహార భద్రతలో భాగంగా క్రిమిసంహారక మందులను వాడటం వలన ఏర్పడేటటువంటి దుష్ఫలితాలు వాటి ప్రత్యామ్నాయ విధి విధానాల గురించి వివరించారు. అలాగే ప్రొఫెసర్ అద్విటోట్ శివరాయ మాట్లాడుతూ మానవుని యొక్క అభివృద్ధి గుహల జీవనం నుండి అంతరిక్ష జీవనం వరకు ఏ విధంగా అభివృద్ధి చెందిందో అలాగే ఈ క్రమంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. అంతర్జాతీయ సదస్సులో సంతోష్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ ఐక్యుఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ బి రామచంద్ర, వివిధ టెక్నికల్ సెషన్స్ కి చైర్ పర్సన్స్ గా డాక్టర్ డి వి నాగేంద్ర కుమార్ శశి దేవి, మహేష్ అరుణకుమారి శ్రీనీత శ్రీ రంజిని వ్యవహరించి చక్కగా వారి పరిశోధనలు సమర్పించిన వారికి ప్రతిభా పత్రాలను సమర్పించారు.

పేద ప్రజల శ్రేయస్సుకోరే ముఖ్యమంత్రి జగన్

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అనునిత్యం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష నివాస కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 14 మంది లబ్ధిదారులకు రూ.27లక్షల 65 వేలు పంపిణీ చేయడంజరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఆరోగ్యశ్రీని తన తండ్రిగారైన దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి లక్షలాది మందికి ప్రాణదాతగా మారడం జరిగిందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని ఇంకా మెరుగులు దిద్దుతూ, గత ప్రభుత్వాలు నీరు గారిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.1000లు దాటితే అన్ని రోగాలను ఆరోగ్యశ్రీ పథకంలోకి తీసుకొనిరావడం జరిగిందని అన్నారు. మొన్నటికి మొన్న 2350 వ్యాధులకు సంబంధించి ఆరోగ్యశ్రీ పథకంలో ఉంటే మరో 1000 రకాల వ్యాధులను కలిపి, నవంబర్ 1 వ తేదీ నుండి సుమారుగా 3000 పైచిలుకుగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా.. ఆపరేషన్ చేయించుకున్న రోగి.. తాను కొలుకున్నంత వరకు రెస్టులో ఉన్న సమయంలో.. డాక్టరు సలహా మేరకు చికిత్సను బట్టి ప్రతి నెలా.. ఆరోగ్యశ్రీ ఆసరా సాయాన్ని కూడా అందించడం దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రస్తుతం మన రాష్ట్రంలో అమలవ్వడం గొప్ప విషయం అన్నారు. అందులో భాగంగానే ఈ దినం 14 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.27 లక్షల 65 వేలు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులన్నీ కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, ఆధునికరణ చేయడం జరిగిందని, డాక్టర్ల కొరత లేకుండా డాక్టర్లను నియమించడం జరిగిందని చెప్పారు. ప్రజలు ఇవన్నీ గమనించి మన మనసున్న ముఖ్యమంత్రిని ఆశీర్వదించాలన్నారు.తొలుత కడప నగరానికి చెందిన 14 మంది లబ్ధిదారులు

-2లో

రాష్ట్రస్థాయి పోటీలకు సంబేపల్లి విద్యార్థుల ప్రాజెక్ట్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు మస్తాన్, రోహిత్ రూపొందించిన "రైన్ ఫాల్ డిటెక్టర్ క్రాప్ ప్రొటెక్టర్" అను ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఎంటర్ప్రెన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్మెంట్ ప్రోగ్రాం శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ అనంతరం ఒక ప్రాజెక్టును జిల్లాస్థాయి ప్రాజెక్టు ప్రదర్శనలో వీరు ప్రదర్శించడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా నుండి మస్తాన్, రోహిత్ లు రూపొందించిన "రైన్ ఫాల్ డిటెక్టర్ క్రాప్ ప్రొటెక్టర్" ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను, గైడ్ టీచర్ మార్ల ఓబుల్ రెడ్డిని ప్రధానోపాధ్యాయులు అభినందించారు. వీరు రూపొందించిన ప్రాజెక్టు స్థానిక వాతావరణ పరిస్థితులను అంచనా వేసి అకాల వర్షాలను గుర్తిస్తుందన్నారు. దీనివల్ల రైతులు, ఇటుకలు వేసేవారు, భవన నిర్మాణం చేపట్టేవారు అకాల వర్షాల ద్వారా జరిగే నష్టాలనుండి తప్పించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విజయ సారధి రెడ్డి సైన్స్ ఉపాధ్యాయులు రవిశంకర్, రామయ్య, ఉమాదేవి, నబీ సాహెబ్ తదితరులుపాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చిన సీఎం జగన్

- నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీని ఆదర్శ కాలనీ గా అభివృద్ధి...

- నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: పేదల సొంతింటి కలను సీఎం జగన్ నెరవేర్చారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగిన నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషాతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో 25 వేల గృహాలున్నాయని, జగన్ ప్రభుత్వంలో పట్టణ పేదల కోసం నారాయణరెడ్డి గారిపల్లె జగనన్న కాలనీలో 6500 పక్కా గృహాలు మంజూరు కావడంతో ఇక్కడ మరో పట్టణము రూపుదిద్దుకుంటోందన్నారు.నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ లో భూగర్భ డ్రైనేజీ, త్రాగునీరు, విద్యుత్, రహదారుల నిర్మాణం తదితర మౌలిక వసతులను కల్పించి ఆదర్శ కాలనీ గా తీర్చిదిద్దుతామన్నారు.మహిళలను అన్ని రంగాలలో జగన్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు.అమ్మఒడి, డ్వాక్రా రుణాల మాఫీ,చేదోడు,చేయూత తదితర ఎన్నో పథకాలను మహిళలకందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. గతంలో రాయచోటి పట్టణ అభివృద్ధి ఎలా ఉంది..ఇప్పుడెలా ఉందో ప్రజలందరూ ఆలోచించాలన్నారు. పట్టణంలో వంద పడకల ఆసుపత్రి,ఆర్ టి సి బస్ స్టాండ్ విస్తరణ, మున్సిపల్ సభా భవనం, వైట్ మున్సిపల్ పార్క్,నగరవనం, శిల్పారామం, స్టేడియం, జిల్లా కేంద్రం ఏర్పాటుతో కలెక్టర్, ఎస్ పి కార్యాలయాలతో పాటు 95 జిల్లా ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయన్నారు.3 వ తరగతి నుంచి డిగ్రీ వరకు బాలికలకు ఒకే ప్రాంగణంలో విద్యా సౌకర్యాలు అందేలా ఏర్పాటు, నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,4 అర్బన్ హెల్త్ సెంటర్లు తదితర ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. జగనన్న కాలనీలలో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులకు, ఆ స్థలాలుపై సర్వహక్కులును ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ఉచితంగా పంపిణీ చేసిన ఇంటి స్థలాలపై మహిళలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ కూడా చేసి హక్కు పత్రాలును అందించడం జరుగుతొందన్నారు.నారాయణరెడ్డిపల్లె జగనన్న కాలనీలో 6050 రిజిస్ట్రేషన్లకు గాను నేటికి 5395 రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయని,ఇక 655 మాత్రమే రిజిస్ట్రేషన్లు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మదన పల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వందాడి వెంకటేశ్వర్లు, బేపారి మహమ్మద్ ఖాన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్,కొలిమి చాన్ బాష,ఆసీఫ్ అలీ ఖాన్, షబ్బీర్, అల్తాఫ్,ఫయాజ్ అహమ్మద్, రియాజ్,రౌనక్, సుగవాసి ఈశ్వర ప్రసాద్,జానం రవీంద్ర యాదవ్, గౌస్ ఖాన్, అన్నా సలీం,బిసి సెల్ విజయ భాస్కర్, పల్లా రమేష్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు,కో ఆప్షన్ సభ్యులు అయ్య వారు రెడ్డి,హజరత్ ఖాదర్ వలీ,జి ఎం డి ఇర్షాద్,నేలపాటి వెంకటేష్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, మూసా తది తరులు పాల్గొన్నారు.

పేద ప్రజల శ్రేయస్సుకోరే ముఖ్యమంత్రి.....

(మొదటి పేజీ తరువాయి) కె. పద్మావతి, బిట్టిం అతిక్ అలీ ఖాన్, రేష్మ పర్వీన్, వెంకటేశ్వర రెడ్డి, నూర్జహాన్, కరిముల్లా, ఉమేయిర్ సాహెబ్, కొండయ్య, రవి కుమార్, దివ్య తేజ, సుమలత, ఆనంద్ బాబు, మహమ్మద్ హుస్సేన్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.27 లక్షల 65 వేలు చెక్కులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్య మంత్రితోపాటు కార్పొరేటర్లు అక్బర్ అలీ, అజ్మతుల్లా ఖాన్, అరీఫుల్ల, రామచంద్రయ్య, నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

వేసవికాలంలో ప్రజలను కాపాడేందుకు

ప్రణాళిక సిద్ధం చేయండి

రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : వేసవికాలం ప్రారంభం అయినందున సూర్యుడి ప్రతాపం నుండి ప్రజలను కాపాడేందుకు ప్రణాళికలను మండల అధికారులు సిద్ధం చేసుకోవాలని రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో గల మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం సభ ప్రారంభం కావడంతో మండలంలోని పలు శాఖల సమస్యలను, వాటి పరిష్కారాల గురించి ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. ఇందులో ముఖ్యంగా పెన్న పేరూరులోని ఏడో విడత భూ పంపిణీ, అలాగే పెన్నా నదిలో ఉన్న సిపిడబ్ల్యూసి నీటి సరఫరా సమస్య గురించి, చింతరాజు పల్లి, చిన్న కొత్తపల్లి, నడవకాటి పల్లిలో గత కొద్ది రోజుల కిందట నుంచి ఉన్న తాగునీరు సమస్యల పరిష్కారాని గురించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈతో చర్చించారు. అనంతరం ఒంటిమిట్ట మండలంలో కొత్తగా మంజూరైన ఇంటి స్థలం పట్టాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఒంటిమిట్ట మండల ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి, మండల వైఎస్సీపీ అధ్యక్షుడు గజ్జల శీను, డిజిటల్ లైబ్రరీ, బల్క్‌మిల్క్ కేంద్రం గుత్తేదారుడు మామిడి అబ్బిరెడ్డి, గంగపేరూరు మాజీ సర్పంచ్ కట్టా నారాయణ,చింతరాచపల్లె వైసీపీ యువ నాయకుడు బొడ్డేరమణ, గంగపేరూరు ఎంపీటీసీ పిడుగు రాజ్యలక్ష్మీ, చాపల సుబ్బారెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, ఎంఆర్ఎఫ్ శివ, సచివాలయ జేఏసీ కన్వీనర్ దున్నూతల రఘురామిరెడ్డి, చెర్లోపల్లె సర్పంచ్ సొంటం వెంకటసుబ్బారెడ్డి, చింతరాచపల్లె సర్పంచ్ బొడ్డే నాగమ్మ, సిద్దవటం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాసాల నరసింహ నాయుడు, చేలూరు శేషారెడ్డి, సాలాబాద్ బుజ్జి, గడ్డం సుబ్బారెడ్డి, గడ్డం నాగేశ్వరరెడ్డి, రాచపల్లె సర్పంచ్ కడప హుసేన్‌బి, మట్లి నారాయణరెడ్డి, సర్పంచ్‌లు, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

రజకుల ఇబ్బందులు తొలగించిన ఎంపిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని పుల్లంపేట గ్రామపంచాయతీలో ధోబి ఘాట్ వద్ద తరచు మోటారు కాలిపోయి రజకులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే మండల అధ్యక్షులు వైసిపి ప్రముఖ సీనియర్ నాయకులు ముద్దా వెంకటసుబ్బారెడ్డి (బాబుల్ రెడ్డి) దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన బాబుల్ రెడ్డి వెంటనే కొత్త బోరు మోటార్ ఏర్పాటు చేసి వేసవిలో రజకుల ఇబ్బందులను తొలగించారు.కొత్త మోటారు బోర్ ఏర్పాటు చేయడం పట్ల రజకులు ఎంపిపి, వైస్ ఎంపిపి సర్పంచ్, వైస్ సర్పంచ్ తదితరుల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పార్థసారథి, సచివాలయ కన్వీనర్ బికె మణి, పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ బాబు, పంచాయతీ సిబ్బంది స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచండి

ఆర్డీవోకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్యాల వినతి

విశాలాంధ్ర -రాజంపేట: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకుని సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచి ప్రశాంత ఎన్నికలకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆర్డీవో మోహన్ రావు కు మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన అన్ని రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ,శ్రీ బత్యాల చంగల్ రాయుడు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్డీవో కార్యాలయంలో ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాలను మార్చాలని అధికార పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఆర్డీవో కార్యాలయంలో ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాలను మార్పు చేయకుండా అక్కడే పోలింగ్ కేంద్రాలను ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పందించిన ఆర్డీవో మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం పోలింగ్ కేంద్రాలు మార్పులు చెరుపులకు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం గడువు ముగిసిందని ఎటువంటి పరిస్థితుల్లో కూడా పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చేర్పులు ఉండవని తెలిపారు.అలాగే డబుల్ ఎంట్రీ, ఒకే డోర్ నెంబర్ క్రింద 10 ఓట్లు పైన ఉన్నవి, ఒకే వ్యక్తికి రాజంపేట మరియు ఇతర నియోజకవర్గాల్లో ఓట్లు కలిగి ఉన్నటువంటి వాటిని ఆర్డిఓ గతంలో ఇచ్చామని గుర్తు చేస్తూ మరో మారు ఆ పత్రాలను అందజేసి పూర్తిస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఓటర్ల జాబితా పై పోలింగ్ కేంద్రాలపై ఉన్నటువంటి సమస్యలను ఆర్డిఓ దృష్టికి తీసుకొచ్చి చర్చించారు.ఈ సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారు.

నగదు పంపిణీ చేసిన నాయకులకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - కమలాపురం : జిల్లాస్థాయి టోర్నమెంట్ విజేతలకు టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ శర్మ చేతుల మీదుగా బహుమతి ప్రధానం. కార్యక్రమాన్ని నిర్వహించిన అందరికి తెలిసిందే అయితే నగరంలోని సిఎస్ఐ టౌన్ చర్చి మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ప్రొద్దుటూరు నగరానికి చెందినకు సుభాష్ లెవెన్ జట్టు విజయం సాధించారు ఈ సందర్భంగా విజయం సాధించిన జట్టు వారు మాట్లాడుతూజిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకుటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ శర్మ చేతుల రూ.50000 నగదు బహుమతి అందజేశారు ఆర్గనైజర్లు సురేంద్రబాబు, సుధీకర్ బాబు, సునీల్, దినాకర్ ప్రకటించారు. రెండవ బహుమతి కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి అందించారు. చిన్న చిన్న టోర్నమెంట్ నిర్వహించడం వలన క్రీడాకారులకు ఆ చిన్న మొత్తం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు ఆశాభావం. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తలు, అభిమానుల సలహాలు తీసుకుని

పార్టీ అధినేత చంద్రబాబును కలుస్తాం

అమీర్ బాబు, లక్ష్మి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సలహాలు తీసుకొని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ను కలుస్తామని తరువాత భవిష్యత్తు కార్యచరణ నిర్ణయించుకుంటామని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు ,సీనియర్ నాయకులు ఆలం ఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి ,లు అన్నారు. మంగళవారం నగరంలోని రహమ్మతీయ ఫంక్షన్ హాల్ నందు టీడీపీ అసమ్మతి వర్గ నేతలు వి ఎస్ అమీర్ బాబు, ఆలంఖాన్‌పల్లి లక్ష్మీరెడ్డి, ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నేతలు మాట్లాడుతూ కడపలోని టీడీపీ నిజమైన నాయకులంతా సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కడప నగరంలో టీడీపీ జెండాను ఏ విధంగా ఎగురవేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోగలమో అనే కార్యచరణపై చర్చించామన్నారు. పార్టీని ముందుకు తీసుకు వెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలను స్వీకరించామన్నారు. వారి సూచనలు, సలహాల మేరకు పార్టీని భవిష్యత్తును ఎలా కాపాడుకోవాలన్న విషయంలో కొన్ని శక్తుల యుక్తులను భూస్థాపితం చేసి కడపలో పార్టీ జెండాను ఎగురవేసేందుకు అడుగులు వేస్తామని తెలిపారు. తమ కష్టనష్టాలు,కడపలో పార్టీ పరిస్థితిని చంద్రబాబుకు తెలియజేస్తామన్నారు. తమకు పార్టీ అధినేతపై నమ్మకమున్నది వారు వివరించారు. భవిష్యత్తులో కార్యకర్తల అభీష్టం మేరకు ముందుకు సాగుతామని వారు వివరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కడప నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలోపాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

డాక్టర్ మిట్టపల్లి పుల్లారెడ్డి

విశాలాంధ్ర–గాలివీడు: విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీ వేంకటేశ్వర వైద్యశాల వైద్యులు డాక్టర్ మిట్టపల్లి పుల్లారెడ్డి తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని రవిచంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే నిర్మాణం అవుతుందని,ప్రతి ఒక్కరూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.పదవ తరగతి పరీక్షలు బాగా రాసి పాఠశాలకు,తల్లదండ్రులు కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మానేయూల్, శైజూ థామస్, యం.యన్.ఆర్.జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ లయన్ అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ నూతన్ నాయక్,ఉపాధ్యాయులు గరడప్ప,రమేష్, ఆంజనేయులు ,సయ్యద్ భాష,గౌస్ భాష తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి మహోత్సవాలను జయప్రదం చేయాలి

తహసీల్దార్ మురాషావలి, ఎంపీడిఓ ఉమా మహేశ్వర్ రావు

విశాలాంధ్ర–సిద్దవటం : నిత్యపూజ కొనలో 7,8,9వ తేదిలలో జరిగే మహా శివరాత్రి ఉత్సవాలను సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పోలీసులకు సహకరించాలని తహసీల్దార్ మురాషావలి, ఎంపీడిఓ ఉమా మహేశ్వర్ రావులు పిలుపునిచ్చారు. మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11వ బెటాలియన్ ఆవరణలోని కళ్యాణమండపంలో మంగళవారం మహా శివరాత్రి మహోత్సవాల నిర్వహణపై సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, వాలంటీర్లకు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మురాషావలి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా దాదాపు 300 మందికి పైగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఉన్నారని మహా శివరాత్రి మహోత్సవాలకు వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ అంతరాయం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి ఉత్సవాలను సేవా భావంతో జయప్రదం చేయాలని సూచించారు. ఉత్సవాలకు వచ్చే సచివాలయ సిబ్బంది యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఎంపిడిఓ ఉమా మహేశ్వర్ రావు మాట్లాడుతూ ఎక్కడి నుంచో భక్తులు నిత్యపూజకోనలో జరిగే ఉత్సవాలకు వస్తారని సమన్వయంతో భక్తులకు సేవ చేయాలని, సేవ చేసే అదృష్టాన్ని భగవంతుడు మనకు అవకాశం కల్పించాడన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ అంచనా మేరకు దాదాపు 2 లక్షల నుంచి 3 లక్షల వరకు భక్తులు ఉత్సవాలకు వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బందికి తాము అందుబాటులో ఉంటామని భక్తులకు సిబ్బంది నిస్వార్థంతో అంకిత భావంతో విస్తృత సేవలు అందించాలన్నారు. ఈ సమావేశానికి వైద్య సిబ్బంది గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి -జనసేన కూటమి ఆధ్వర్యంలో భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర–వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో మంగళవారం టీడీపీ–జనసేన కూటమి ఆధ్వర్యంలో మంగళవారం బాబు ష్యూరిటీ– భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన మారెడ్డి లతారెడ్డి, బిటెక్ రవి దంపతలుకు ఆయా ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆ మేరకు గండి రోడ్డు నుండి ఇమామ్ నగర్, చాకలి వీధి, సంఘం మీద్దె వీధి, కాపు వీధి, గౌరీ నగర్, ఎల్లపు వీధి,వడ్డెర వీధి ఏరియాలలో వారు కలియతిరిగారు. టీడీపీ -జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ వేంపల్లి టౌన్ పరిధిలోని ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించవలసిందిగా కోరడం జరిగినది. యడాల రామచంద్ర యడాల శ్రీనివాసులు (సిలార్) యడాల జగదీష్ కె ప్రసాద్ మరియు 10 కుటుంబాలు వేంపల్లి నాయకుల ఆధ్వర్యంలో పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వేంపల్లి టౌన్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలే టిడిపి పార్టీకి బలం: బత్యాల

విశాలాంధ్ర–ఒంటిమిట్ట : రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలం బత్యాల చెంగల్రాయుడు అని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నం కిరణ్ స్వామి అన్నారు. మంగళవారం ఒంటిమిట్టలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన తరువాత తిరిగే నాయకుల్ని ఎంతోమందిని చూసాం కానీ ఓడిపోయిన తరువాత ఇంతలా తిరిగే నాయకున్ని రాజంపేట చరిత్రలో చూడలేదని అయన అన్నారు. ఎవరైనా ఓడిపోతే కనీసం ఆరు నెలలు బయటకి రారని కానీ బత్యాల ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుసటిరోజు నుంచే రాజంపేటలో ఆరు మండలాల్లో తిరుగుతూ పార్టీ శ్రేణుల్లో నేనున్నాను అని మనోధైర్యం నింపారని కిరణ్ స్వామి అన్నారు. ఈ రోజు ఆరు మండలాల్లో కొన్ని వేలమంది కార్యకర్తలు, నాయకులు ఎటువంటి లాభాపేక్ష లేకుండా, కనీసం ఒక్క పైసా కూడా ఆశించకుండా బత్యాల కోసం పనిచేస్తున్నారని దానికి కారణం బత్యాల చెంగల రాయుడు విలక్షణ నాయకత్వం, పోరాటపటిమ అని కిరణ్ స్వామి కొనియాడారు. అన్నమయ్య ప్రాజెక్ట్ తెగిపోయినప్పుడు, రాజంపేట జిల్లా కేంద్రం రాయచోటిలో పెట్టినప్పుడు, మంగళగిరి పార్టీ ఆఫీస్ పైన దాడి జరిగినప్పుడు, చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు బత్యాలలోని నిజమైన నాయకుడు బయటకు వచ్చాడని అందువల్లే కార్యకర్తలు నిస్వార్థంగా బత్యాలను అభిమానిస్తారని అన్నారు.2019 ఎన్నికల్లో వైసీపీ గాలిలో కేవలం కడప జిల్లా మాత్రమే కాకుండా రాష్ట్రమంతా తెలుగుదేశం పార్టీ ఓడిపోయిందని దానిలో భాగంగా బత్యాల కూడా ఓడిపోయారని ఐనా కూడా తక్కువ కాలంలోనే అరవై వేల ఓట్లు సాధించారని అన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా బత్యాల చెంగలరాయుడు ఖరారు అయ్యారని అధికారిక ప్రకటనే తరువాయి అని అయన అన్నారు తంలో రాజంపేట ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన స్వర్గీయ బండారు రత్న సభాపతిని అసెంబ్లీ సింహం అనేవారని తిరిగి రేపు జరగబోయే ఎన్నికల్లో సింహం లాంటి బత్యాలను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపితే రాజంపేట గణనీయంగా ఎప్పుడు లేనంతగా అభివృద్ధి చెందుతుందని కిరణ్ స్వామి అన్నారు.

తమ్ముళ్లలో జోష్

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సాగిన ప్రసంగం

కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపిన రితీష్

వైసీపీ ఎంపీపీతో సహా 400 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర–అట్లూరు : అట్లూరు మండల అధ్యక్షురాలు పొత్త పి రమాదేవి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య మంగళవారం అట్లూరు క్రాస్ రోడ్ శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి ఆలయం వెనుక భాగాన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు యువ నాయకుడు రితిష్ రెడ్డి, నియోజవర్గం అభ్యర్థి బొజ్జ రోశన్న ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య అనుచర వర్గం మొత్తం సుమారు 400 కుటుంబాల వారికి కండువాలు కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యంగా ఎస్ వెంకటాపురం నుండి అధిక సంఖ్యలో వైసీపీ నుండి టిడిపిలో చేరడంతో రితిష్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం యువ నాయకుడు రితీష్ రెడ్డిమాట్లాడుతూ టిడిపి శ్రేణులనుంచి వచ్చిన స్పందన కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది ఇదే దూకుడు ప్రజల్లోకి మరింత ఉధృతంగా వెళ్లాలని పార్టీ నియోజకవర్గ నాయకత్వం భావిస్తుంది. ప్రత్యర్థి పసిగట్టలేని వ్యూహాలతో టిడిపి ఫుల్ జోష్లో ఉంది. ఒక్కసారి గా జూలు విదిల్చి ముందుకు సాగుతుంది. యువ నాయకుడు ప్రసంగం అత్యంతం ప్రజలను ఉర్రుతుల లుగించింది. నియోజవర్గంలో రాబోయే ఎన్నికల కురుక్షేత్రంలో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తూ మరోవైపు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మంగళవారం సభలో వైసీపీ విధానాలను తూర్పారబట్టారు. సీఎం అలసత్వాన్ని నిరుద్యోగ యువతను మోసగించిన వైనాన్ని వివరించారు. అంచనాలకు మించి జనం రావడంతో రెట్టింపు పైన ఉత్సాహంతో యువ నాయకుడు రితిష్ రెడ్డి ప్రసంగించారు. సభ సూపర్ సక్సెస్ కావడంతో టిడిపి శ్రేణుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈసారి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్న గుర్తు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి, బద్వేల్ ఎసి సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, కొళ్ళవెంకటసుబ్బారెడ్డి , శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, ఉపతిసుబ్బారెడ్డి, పొత్తపినరసింహ, ఈశ్వర్ రెడ్డి, బొవిళ్ళవిష్ణువర్ధన్ రెడ్డి, నర్సారెడ్డి,బొవిళ్ళనరసింహారెడ్డి, బోవిల్ల జై కృష్ణారెడ్డి, శివయ్య స్వామి, జగదీశ్వర్ రెడ్డి, దున్నుతుల విష్ణువర్ధన్ రెడ్డి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పులివెందులలో ఉపన్యాస పోటీలు



విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఉపన్యాస పోటీలను ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కడప నెహ్రూ యువ కేంద్ర, స్నేహితఅమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఏమిటీ అన్న అంశంపై ఉపన్యాసం ఉంటుందన్నారు. ఆసక్తిగల మహిళలు ఈ పోటీలలో పాల్గొని వారి అమూల్యమైన సలహాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

తెలుగుదేశంతోనే రాష్ట్ర భవిష్యత్తు

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి

విశాలాంధ్ర – కమలాపురం : రాష్ట్ర బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్ద చెప్పాలి గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు పై వివరిస్తూ ముందుకు సాగారు సంక్షేమ పథకాలు టిడిపి ప్రభుత్వం సాధ్యమని అనిప్రజలకు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాల నిండినవా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్ లో జమచేయడం, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీరూ. 15 వేల తల్లికి వందనం కింద జమా చేయడం,అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి రూ.20 వేల రైతుల ఖాతాల కు జమచేయడం జరుగుతుంది అని పథకాలు వివరించారు. పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరిన పెద్ద చెప్పలి గ్రామస్తులు మాజీ సర్పంచ్ సుధాకర్ ఓ రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అధ్యక్షతన పార్టీ కండవాను కప్పి గౌరవంగా పార్టీలోకి స్వాగతించారు. అంతకుముందే స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు అభిమానులు జన సైనికులు తో కలిసి బైక్ ర్యాలీగా మండల పరిధిలో పెద్ద చెప్పాలి గ్రామానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి. నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా వాణిజ్య విభాగ నాయకుడు ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి రైతు నిజగవర్గ అధ్యక్షులు చాపాడు ప్రభాకర్ రెడ్డి కాపు నియోజకవర్గం ప్రచార నాయకుడు దాది రామయ్య తెలుగు యువత అధ్యక్షుడు. పుత్తా ఎల్లారెడ్డి కంకర సుబ్బారెడ్డి నబి రెడ్డి కరీం బీసీ యాదవ్ ఎస్సీ ఉపాధ్యక్షుడు మేరియన్ ప్రసాద్ ఫక్రుద్దీన్ పంచాయతీ బోర్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోరం లేక మున్సిపల్ సమావేశం వాయిదా !

అధికారుల తీరుపై భగ్గుమన్న సభ్యులు -ఎమ్మెల్యే వద్ద ఒకలా బయట మరోలా -రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కోరం లేకపోవడంతో మంగళవారం జరగాల్సిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. సభాభవనం వరకు కేవలం ఆరు మంది సభ్యులు మాత్రమే హాజరుకావడం గమనార్హం. దీంతో సమావేశం వాయిదా పడింది. అయితే సభ్యుల గైర్హాజరు వెనుక పురపాలిక అధికారుల వైఖరి కారణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత సమావేశంలోనే అధికారుల పనితీరుపై పలువురు సభ్యులు ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ అధికారుల పనితీరులో మార్పు లేకపోవడంతో పలువురు కౌన్సిలర్లు నేటి సమావేశానికి దుమ్మా కొట్టారని చెప్పవచ్చు. సమావేశపు అజెండా ప్రతులను సభ్యులకు నిర్దిష్ట సమయంలో ఇవ్వకుండా అప్పటికప్పుడు ఇస్తుండడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొనే ఇతరత్రా సమావేశాలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని పలువురు సభ్యులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని తరహాలో సభ్యుల పట్ల వివక్ష చూపుతున్నారన్న అపప్రద బలంగా వినిపిస్తోంది. సమావేశాలు సైతం కోరం లేక వాయిదాలు పడిన ఘటనలు కూడా లేవు. అయితే మంగళవారం సమావేశం వాయిదా పడడంతో సభ్యులలో వెల్లువెత్తుతున్న ఆగ్రహావేశాలను చల్లార్చేందుకు అటు పాలక పెద్దలు గానీ ఇటు అధికారులు గానీ కృషి చేస్తున్నట్లు సూచనలు కనిపించడం లేదు. ఇదివరకు ఓమారు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జోక్యం చేసుకొని సభ్యులను శాంతింపచేయడం జరిగింది. ఎమ్మెల్యే సమక్షంలో తమరి మాటే శిరోధార్యమని చెప్పుకొచ్చిన పలువురు సభ్యులు తిరిగి మంగళవారం జరిగిన సమావేశంలో తమ అసమ్మతి గళాన్ని విప్పడం వెనుకనున్న ఆంతర్యమేమిటో సభ్యులే సమాధానం చెప్పాల్సి ఉంది. ఇదిలా ఉండగా గత సమావేశంలో అజెండాలోని 14వ అంశాన్ని పలువురు సభ్యులు వ్యతిరేకించడంతో తీర్మానాన్ని ఆమోదించలేదు. అయితే సదరు అంశాన్ని సభ్యులు ఆమోదించినట్లు వ్రాసుకున్నట్లు తెలుసుకున్న కొందరు సభ్యులు ఇప్పుడు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. పాలకవర్గంలోని కొందరు సభ్యులు ఎమ్మెల్యే వద్ద ఒకలా బయట మరోలా వ్యవహరిస్తున్న తీరు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించి సభ్యుల్లోని అసంతృప్తిని చల్లార్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. సమావేశం కోరం లేక వాయిదా పడిందని అధికారులు చెబుతున్నప్పటికీ వైకాపాలో అంతర్గతంగా అసమ్మతి రగులుతోందన్న వాదన బలంగా వినిపిస్తోంది. కొందరు సభ్యులు బహిరంగంగానే తమ అసమ్మతి గళాన్ని వినిపిస్తున్నారు. ఈ పరిస్థితి ఎటువైపు దారితీస్తుందోనన్న చర్చ పట్టణంలో ఊపందుకుంది.

రక్తదానం మరొకరి జీవితానికి వెలుగు: డిఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రక్తదానం చేయడం మరొకరి జీవితానికి వెలుగులు నింపినట్లు అని, రక్తదానం చేసి ప్రానదాతలు కావాలని రాయచోటి డిఎస్పీ మహబూబ్ బాషా పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ మాజీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని దీప బ్లడ్ బ్యాంక్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి తో పాటు పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎస్పీ మహబూబ్ బాషా మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాలతో సమాజంలో రక్తదానం పట్ల అవగాహన కలిగిందని అన్నారు. రక్తదానం ఏర్పాటు చేసిన మహమ్మద్ కు డిఎస్పీ తో పాటు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు హరినాధ రెడ్డి, కోశాధికారి హరీష్ చంద్ర, నారాయణ రెడ్డి, చాన్ బాషా రక్త దాతలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు చూసి వైసిపికి ఓటు వేయాలి:ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందివుంటేనే వైసిపికు ఓటు వేయాలని, ప్రతి కుటుంబానికి తమ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొంది ఉంటే మీ ఓటు వైసిపికి వేయాలని ఎంపీపీ వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరిగి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే విశయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించిందని, వాలంటీర్ల ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ పధఖాలు అందించిన ఘనత వైకాపాదే అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామాల వారీగా సచివాలయం పరిధిలో ఉన్న బూత్, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వైకాపా నాయకులు కలిసి సచివాలయం పరిధిలో మేము సిద్ధం మా బూతు సిద్ధం కార్యక్రమంలో ప్రతి పంచాయతీలో పర్యటించడం జరిగిందని, అందులో భాగంగానే నాగిశెట్టిపల్లె, డిరసవంచ, డి.నేలటూరు పంచాయతీలో పర్యటించడం జరిగిందని ఎంపీపీ తెలిపారు.

ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్న సంతర్పణ

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు కట్ట పై వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు కల్లా వెంకటసుబ్బమ్మ, యల్లయ్యల జ్ఞాపకార్థంగా మంగళవారం వారి కుమారుడు కల్లా శివరామ్ (న్యాయవాది) సతీమణి పద్మావతిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు రెండు వందల మంది భక్తులు,పాదచారులకు స్వయంగా ఆయనే వడ్డించారు ఆలయ ప్రాంగణంలో భక్తులకు, పాదచారులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పది అన్నారు కార్యక్రమంలో శివరామ్ అల్లుడు విజయ్, అన్నదాన నిర్వాహకుడు వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ కల్లా యల్లయ్య, మోదుగుల నరసింహులు, సుబ్బారెడ్డి మునగపాటి వెంకటరమణ, కల్లా రమణ, శివాలయ వ్యవస్థాపకుడు ఉమామహేశ్వరయ్య, పత్తి శ్రీనివాసులు భక్తులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: కోడూరు రెడ్డివారిపల్లి మధ్యన 12 కోట్ల రూపాయలతో శర వేగంగా జరుగుతున్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు. మంగళవారం ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి పనులను ఆలశ్యం చేయకుండా త్వరగా పూర్తి చేసి స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగించాలని సంబందిత క్లాస్ 1 కాంట్రాక్టర్ పాములపాటి ప్రసాద్ నాయుడు ను ఆదేశించారు.స్థానిక వైసిపి నాయకులు తొండం రాజేంద్ర పాల్గొన్నారు.

రేపటి నుండి 11వరకు మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రేపటి నుండి 11వ తేది సోమవారం వరకు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి, ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారిలు తెలిపారు. అందులో భాగంగా రేపు గురువారం ప్రధమాహ్నికము ఉదయం 5గంటలకు శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం, నామసంకీర్తనం, ఉపనిషత్ పారాయణం, 8గంటలకు అబిషేకం, సహస్రనా మార్చన, మధ్యాహ్నం 12గంటలకు మఠాధిపతుల మూలపురు షులు పెద్ద గోవిందస్వాముల వారి ప్రధమ పుత్రుడు గోవిందస్వామి వారి ధర్మపత్ని వీరపాపమాంబ వారి ఆరాధన-ద్వారపూజ, సాయంత్రం 4గంటలకు పురాణ కాలక్షేపము, రాత్రి 8గంటలకు కలశోత్సవం-ఉభయదాతలు శ్రీమతి బండి సుబ్బమ్మ, 9గంటలకు స్వస్తివాచకమంగళవాద్యపూర్వక యాగశాల ప్రవేశం, శ్రీ విఘ్నేశ్వర పూజ, స్వస్తిపుణ్యావాహచనం, అంకారారోపణం, దీక్షకంకణధారనం, అఖండ ప్రతిష్ట అగ్నిప్రతిష్ట, హోమం, మండపారాధన, దేవతాహ్వానం, ధ్వజారోహణం, బలిపర్వగ్నీకరణం, 10గంటలకు శేషవాహనోత్సవం-ఉభయదాతలు శ్రీ కరణం చంద్రశేఖరరావు భార్య సరస్వతమ్మ(పాతవూరు, అనంతపురం), 8వ తేది శుక్రవారం ద్వితీయాహ్నికము(మహా శివరాత్రి పర్వదినము), శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారి వార్శిక కళ్యాన మహోత్సవము, ఉదయం 5గంటలకు శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం, నామసంకీర్తనం, ఉపనిషత్ పారాయణం, 8గంటలకు మహాన్యాసపూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, సహస్ర నామార్చనం, బలిహరణం, మధ్యాహ్నం 12గంటలకు దీక్షాబంధనాలం కారోత్సవం- శాశ్విత ఉభయదాతలు శ్రీ పెనమలూరి చిన్నసుబ్బరాయుడు వీరి ధర్మపత్ని రాజ్యలక్షి(దొనకొండ ఆర్,యస్, ప్రకాశం జిల్లా), 2గంటలకు నామసంకీర్తన భజన, 4గంటలకు గుడి ఉత్సవము శాశ్విత ఉభయదాతలు శ్రీ ఎం.నరసింహులు నాయుడు వీరి ధర్మపత్ని కీ.శే లైలమ్మ జ్ఞాపకార్ధం, సాయంత్రం 6గంటలకు ఉపన్యాసం, ఉపన్యాసకులు కందిమల్లాయపుర సంస్థాన ఆస్థాన కవి డా.పెదపాటి నాగేశ్వర రావు, రాత్రి 9గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవము ఉభయదాతలు శ్రీ తాడిగొటంల నారాయణ రెడ్డి, వీరారెడ, 11గంటలకు నరనంది ఉత్సవము-ఉభయదాతలు మునగ శింగరయ్య అండ్ సన్స్ , 12గంటలకు లింగోధ్భవ కాలమున ఏకాదశి రుద్రాభిషేకం(జాగరణ), 9వ తేది శని(స్థిర)వారము-తృతీయాహ్నికము ఉదయం 5గంటలకు వీరబ్రహ్మ సుప్రభాతం, నామ సంకీర్తనం, ఉపనిషత్ పారాయణం, 8గంటలకు అభిషేకం, సహస్ర నామార్చన, బలిహరణం, నవగ్రహ హోమము, 10గంటలకు మోహినీ అలంకారోత్సవము-ఉభయదాతలు శ్రీ బద్వేలి రమణారెడ్డి వీరి భార్య దేవమ్మ మధ్యాహ్నం 12గంటలకు నామసంకీర్తన భజన(పారాయణ), రాత్రి 8గంటలకు హరికథా కాలక్షేపము యడవల్లి రమణయ్య భాగవతార్ రాగిచే, 9గంటలకు నంది ఉత్సవం-ఉభయదాతలు ఉత్తమూరు సుబ్రమణ్యాచార్యులు కుమారుడు కన్నియప్పన్, కమరియప్పన్ వీధి, మద్రాసు, 10వ తేది ఆదివారం చతుర్ధాహ్నికము మహాప్రసాద వినియోగం ఉదయం 5గంటలకు శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం, నామసంకీర్తనం, ఉపనిషత్ పారాయణం, బలిహరణం, 7గంటలకు అభిషేకం, సహస్రనామార్చన, 10గంటలకు నిత్యహోమం, వాస్తుహోమం, బలిహరణ గజోత్సవం- ఉభయదాతలు శ్రీ బయ్యపు గూడూరు గురుమూర్తి ఆచార్యులు, మధ్యాహ్నం 12గంటలకు మహాప్రసాద వినియోగం-ఉభయదాతలు కీ.శే డి.యస్ దత్తాత్రేయ శర్మగారి జ్ఞాపకార్ధం వీరి భార్య సూర్యకుమారి, రాత్రి 9గంటలకు పుష్పరధోత్సవము-తాత్కాలిక ఉభయదాతలు కీ.శే యం.ఆర్ దొరస్వామి నాయుడు గారి జ్ఞాపకార్ధం వీరి కుమారులు పురుషోత్తం, శ్రీసుధాకర్, 11వ తేది సోమవారము పాంచాహ్నికము,ఉదయం 5గంటలకు శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం, నామసంకీర్తనం, ఉపని షత్ పారాయణం, బలిహరణం, 8గంటలకు అభిషేకం, సహస్రనామార్చణ, బలిహరణం, 10గంటలకు కొట్నో త్సవం, వసంతోత్సవము, పూర్ణాహుతి, అవభృధస్నానము, శాశ్విత వసంతోత్సవ ఉభయదాతలు డైమండ్ మినరల్స్ కంపెనీ , రాత్రి 8గంటలకు బలిహరణ ధ్వజపటోద్వాసనం, దేవతోద్వాసనం, కళ్యాణదాతలు కీ.శే ముల్లపూడి సూరన్న జ్ఞాపకార్ధం వీరి ధర్నపత్ని శ్రీమతి సత్యవతమ్మ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రత్యేక చలువపందిళ్లు ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు.

నేడు ముద్దనూరు మండలంలో
'భూపేష్' పర్యటన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ముద్దనూరు మండలంలోని వేల్పుచర్ల, పెద్దదుద్యాల గ్రామాలలో బుధవారం నియోజకవర్గ టీడీపీ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా భూపేష్ తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలందరి భవిష్యత్‌కు గ్యారెంటీ ఇస్తూ పార్టీ ప్రకటించిన ముందస్తు మేనిపెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించనున్నారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు వైఫల్యాలను ప్రజలకు వివరించనున్నారు. కార్యక్రమ ఏర్పాట్లను ఆయా గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు పర్యవేక్షిస్తున్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో భూపేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొననున్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పార్టీ వర్గాలు పిలుపునిచ్చాయి.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

విశాలాంధ్ర-లింగాల: కుక్కల దాడిలో సుమారు 20దాకా గొర్రెలు మృతి చెందిన సంఘటన లింగాల మండలం బోనాల గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. సోమవారం అర్ధరాత్రి వేళ ఒక్కసారి కుక్కలగుంపు గొర్రెల మందపై దాడి చేశాయి. ఈ సందర్భంగా గొర్రెల యజమాని రమణ మాట్లాడుతూ చనిపోయిన గొర్రెలు విలువ సుమారు రూ.1.20లక్షలు ఉంటుందన్నారు. గొర్రెలను జీవనాధారం చేసుకుని జీవనం సాగిస్తున్నానన్నారు.

రైతన్నకు తోడుగా జగనన్న ప్రభుత్వం:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆపదలో ఉన్న వారిని ఆదుకునే విషయంలో సీఎం జగన్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుంది.. ఇందుకు నిదర్శనంగా కరవుతో పంటలు నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ రూపంలో అందుతున్న సాయం కూడా ఒకటని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసా కేంద్రాలు, పంటలకు గిట్టుబాటు ధర, తుపాను వల్ల పంటలు నష్ట పోయిన రైతులకు అండగా నిలవడం, ఏ సీజన్ లో పంట నష్ట పోతే మరలా సీజన్ ప్రారంభపు ముందుగా ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పి రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో వున్నా, తప్పించుకోవడానికి కారణాలు వెతక్కుండా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఇన్ పుట్ సబ్సిడీ అందచేయనున్నారన్నారు.ఇందులో భాగంగా ఖరీఫ్ 2023 లో తీవ్ర కరవు పరిస్థితుల కారణంగా రాయచోటి నియోజక వర్గంలో వ్యవసాయ పంటలు 5941.918 హెక్టార్లలో (14,853 ఎకరాలు),10454 మంది రైతుల పంటలు దెబ్బతినగా ఇందుకు రూ 10 కోట్లుపరిహారంగా అందనున్నారు. రేపు బుధవారం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారు మధ్యాహ్నం 2 గంటలకు తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించ నున్నారన్నారు. తదనంతరం రైతుల ఖాతాలలో నిధులు రైతుల ఖాతాలలో జమ కానున్నాయన్నారు. నియోజక వర్గంలోని ఒక సంబేపల్లె మండలం కరవు మండలాల జాబితాలో లేనందున ఇన్ ఫుట్ సబ్సిడీ రాలేదని,వీరికి త్వరలో ఇన్స్యూరెన్స్ అందనుందన్నారు.రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా,మరో వైపు అనేక సంక్షేమ పథకాలును అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగుతోందన్నారు.గతంలో తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు రూ 45 కోట్ల మేర పరిహారం అందించిదన్నారు.వైఎస్ఆర్ రైతు భరోసా క్రింద ఐదేళ్ల లో నియోజక వర్గ రైతులకు రూ274 కోట్ల మేర లబ్ది పొందారన్నారు. తామూ మొదటి నుంచి రైతులు వేసే ప్రతి పంటనూ క్రాప్ బుకింగ్ చేసుకోమని పదే పదే చెప్పామన్నారు.క్రాప్ బుకింగ్ చేసుకున్న ప్రతిరైతుకు ఇప్పుడు న్యాయం జరుగు తొందన్నారు.ఇన్ ఫుట్ సబ్సిడీతో నియోజక వర్గ రైతులకు అండగా నిలుస్తున్న సీఎం జగన్, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి వ్యవసాయశాఖ అధికారులకు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వంలో ఈ మాదిరిగా ఎప్పుడూ ఇన్ ఫుట్ సబ్సిడీ అందలేదన్నారు.నియోజక వర్గంలోని ఒక సంబేపల్లె మండలం కరవు మండలాల జాబితాలో లేనందున ఇన్ ఫుట్ సబ్సిడీ రాలేదని,వీరికి త్వరలో ఇన్స్యూరెన్స్ అందనుందన్నారు.

గడపగడపకు పనుల బిల్లుల ఎప్పుడు ?

ఆందోళనలో కాంట్రాక్టర్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని పలు వార్డులలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం పేరిట పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు కాకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒక్కో సచివాలయం పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.20లక్షలు వెచ్చిస్తున్నట్లు ప్రకటించింది. ఆ మేరకు పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. అయితే ఆరు మాసాలుగా సదరు బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఎదురుచూస్తున్నారు. పట్టణ పరిధిలో సుమారు రూ.62లక్షలతో వివిధ పనులు చేపట్టి పూర్తి చేశారు. సకాలంలో బిల్లులు మంజూరుకాక కాంట్రాక్టర్లు ఆర్థిక సమస్యలతో అల్లాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బిల్లులు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన విజయసాగర్ రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లెలో స్థానిక రాజంపేట నియోజకవర్గం వైసీపీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,ఏపీ టూరిజం డైరెక్టర్ అజంత రాణిలు రెండున్నర ఎకరాల సొంత స్థలంలో మండల ప్రజల సౌకర్యార్థం ప్రజల కోసం ఆలోచించే యర్రపురెడ్డి అజయ్ రెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మిస్తున్నారని, మండల ప్రజలకు చిరస్థాయిగా గుర్తిండిపోయేలా మాన పనులు జరుగు తున్నాయని ప్రజల మనిషిగా చెరగని ముద్ర వేసుకుంటున్నారని ఆనంద వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందన్నారు.నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తూ ప్రజలకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండే విధంగా బస్టాండ్ కు స్థలం కేటాయించడం భవనాలు నిర్మించడానికి పూనుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి భవన నిర్మాణాలకు నిధులు మంజూరు అవ్వడానికి ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో బస్టాండ్‌కు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రతిరోజు బస్సులు ఈ నూతన బస్టాండ్ ఆవర ణకు వచ్చి వెళ్లే విధంగా ప్రయత్నిస్తానని విజయ సాగర్ రెడ్డి తెలియజేశారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు

పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి, పొన్నోలుసుమిత్ర రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు కావాలని ప్రజలు కోరుకుం టున్నారని పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని 43 డివిజన్ రవీంద్ర నగర్ లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గడప గడపకు కరపత్రాలు పంచుతూ చంద్రబాబు రాష్ట్రానికి అవసరం అని తెలియజేస్తూ ప్రచారం చేపట్టామన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలకు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారన్నారు. మంచి పరిపాలన కావాలంటే కడప నియోజకవర్గ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి రెడ్డిని గెలిపించాలని రాష్ట్రంలో చంద్రబాబు సీఎం కావాలనిప్రజలు కోరుకుంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనార్దన్ రెడ్డి ,మాధవ ,మంచాల రమేష్ ,గొడుగునూరు రాజశేఖర్ ,రవీంద్ర నగర్ ప్రజలు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని రేకులకుంట పంచాయతీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో రానున్న 10వ తరగతి పరీక్షలు దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత ప్రధానోపాధ్యా యులు ఆగేపాటి వెంకటరమణయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే కృషి, పట్టుదల ఉంటే ఎంతి విజయాన్ని అయినా సొంతం చేసుకోవచ్చని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు మాట్లాడుతూ రానున్న 10వ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు బాగా చదివి, ఒత్తిడి లేకుం డా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అదేవిధంగా 10వ తరగతి చదువు తున్న విధ్యార్థులు ప్రీ ఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఖాజీపేట మండలం తవ్వారిపల్లె గ్రామానికి చెందిన ములపాకు సుబ్బారెడ్డి సహాయంతో 10వ తరగతి చదువు తున్న 30మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ భద్రపరుచుకునే ఫైల్లను అందజేశారు.

అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర -ఓబుల వారిపల్లి : నిరుపేదలైన అర్హులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ డిమాండ్ చేశారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద చిన్న వరంపాడు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి సరస్వతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగమ్మ నిరసన అనంతరం డిప్యూటీ తాసిల్దార్ పీర్ మున్నికి సిపిఐ ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగమ్మ మాట్లాడుతూ ఓబులవారిపల్లి మండల డిప్యూటీ తాసిల్దారు ఫిర్ మున్ని మేడం కు వినతిపత్రం ఇవ్వగా ఆమె స్పందించి వెంటనే అర్హులైన పేదవారిని గమనించి వాళ్లకు ఇంటి పట్టాలను మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది అన్నారు ఈరోజు ఓబులవారిపల్లి మండలంలోని 22 పంచాయతీల్లో కూడా నిజమైన నిరుపేద అయినటువంటి అర్హులు చాలామంది ఉన్నారని వాళ్ల అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వకుండా రాజకీయ అండదండలతో రాజకీయ నాయకులకు సంబంధించినటువంటి వాళ్లకు మాత్రమే ఎప్పుడు ఇంటి పట్టాలు వెంటనే మంజూరు అవుతున్నాయని రాజకీయం లేనటువంటి ఎస్సీ .ఎస్టీ. బీసీ. మైనారిటీ . నిరుపేద వారు ఎన్నోసార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ. గ్రామ సచివాలయానికి తిరిగి తిరిగి ఎన్నో అర్జీలు పెట్టుకున్న కూడా రెవెన్యూ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రెవెన్యూ వారు ఆలోచన చేసి నిరుపేద అయినటువంటి అర్హులైన వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని అన్నారు మనిషికి కావలసినది జానదు పొట్ట కోసం 3 సెంట్లు స్థలం . జీవనం కోసం రెండు ఎకరాలు బంజరు భూమి ఇవి రెండు ఉంటేనే ఏ మనిషి అయినా బ్రతకగలరు అటువంటి సమయంలో కనీసం ఇంటి పట్టాలైన పేదవారికి ఇస్తే గుడిసె వేసుకొని గూట్లోనైనా పేదవారు పిల్లలను పెట్టుకొని ఉంటారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది ఇప్పటికైనా ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ గారు వెంటనే స్పందించి పేదవారిని గమనించి వాళ్లకు ఇంటి పట్టాలు మంజూరు చేయవలసిందిగా కోరుచున్నాము లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మండల పరిధిలో 22 పంచాయతీలో ఉన్నటువంటి ఇంటి పట్టాలు కావలసిన అర్హులను కలుపుకొని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతావని తెలియజేసుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో దుర్గ. సుభద్రమ్మ. రాధమ్మ. లక్ష్మీదేవి. లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్ బిజిలి మఫ్త్ యోజన

పథకం సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రధానమంత్రి సూర్య ఘర్ బిజిలి మఫ్త్ యోజన పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రొద్దుటూరు డివిజన్ సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ అధికారి జి.కిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకాన్ని భారత ప్రభుత్వం రూపొందించిందని, ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి 300యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా కనిష్టంగా రూ.30వేల నుండి గరిష్టంగా రూ.78వేలు రాయితీ పొందవచ్చు అన్నారు. ఈ పథకానికి గృహస్తులు అందరు అర్హులు అని, ఉచితంగా మీ సమీప పోస్ట్ ఆఫీస్ ద్వారా కాని పోస్ట్‌మ్యాన్ ద్వారా కాని రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. దీనికి కావలసినవి రీసెంట్ బిల్, మొబైల్ నెంబర్ మరియు ఇంటి పై కప్పు ఫోటో అని, మరింత సమాచారం కోసం పోస్టల్ సిబ్బందిని సంప్రదించాలని ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- వల్లూరు : జలో రక్షితి రక్షితః జలని మనం కాపాడితే జలం మనల్ని కాపాడుతుంది. వేసవి కాలంలో దాహాన్ని తీర్చేందుకు వల్లూరు మండలం కడప తాడిపత్రి జాతీయ రహదారి క్షింతల ఓబాయపల్లి కనకదుర్గమ్మ గుడి వద్ద వల్లూరు ఎస్ఐ వెంకటరమణ చలివేంద్రాన్ని ప్రారం భించారు. మంగళవారం మామిళ్ల లక్ష్మమ్మ ,మామిళ్ల సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు మామిళ్ళ సుబ్బారెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో చలి వేం ద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు, బాటసారులు ,వాహన దారుల వేసవి కాలంలో దాహం తీర్చేందుకు ఉచిత చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్ర మంలో గడికోట సుబ్బారెడ్డి, పుత్తా సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

టిడిపి విజయానికి అందరూ కృషి చేయాలి

విశాలాంధ్ర- రామాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి అందరూ మద్దతు పలికి కృషి చేయాలని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని రాచపల్లె పంచాయతీ బీద వాండ్ల పల్లి. సరస్వతి పల్లి గ్రామలలో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం రాజంపేట తెదేపా పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్ రెడ్డి ఇంటి వద్ద కలిసి తన విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం రాచపల్లి పంచాయితీ బీదవాళ్లపల్లిలోని తెలుగుదేశం పార్టీ అభిమాని మోడీ మోహన్ నాయుడు సతీమణి రాణమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన .గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగు దేశం పార్టీ తరఫున రాయచోటి ఎమ్మెల్యేగా అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నందున తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్ రెడ్డి. అనంతరెడ్డి టిడిపి నాయకులు భాస్కర్ నాయుడు. అన్నయ్య. శివయ్య. మరో కొంతమంది నాయకులు పాల్గొన్నారు.

ఎంజెఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

విశాలాంధ్ర- పీలేరు: ఎంజెఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు వెళ్లారు. స్థానిక ఎంజెఆర్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న ఈఈఈ, మెకానికల్ విద్యార్థులు అకాడెమిక్స్‌లో భాగంగా పారిశ్రామిక సందర్శనకు వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ అవినాష్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్‌లు ప్రారంభించారు. సుబ్‌స్టేయిన్ లో అసిస్టెంట్ ఇంజనీర్ అయినా 5 రాంప్రసాద్ రెడ్డి విద్యార్థి విద్యార్థినులకు అక్కడ ఉన్నటువంటి ఎక్విప్మెంట్స్ మీద అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలోరెడ్డి ఖాసీం, సుహేల్, భరత్, బాలాజి, కల్పన మరియు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మృత్యు నిలయం టమోటా మార్కెట్ సర్కిల్

గాలిలో కలుస్తున్న ప్రాణాలు..పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-గుర్రంకొండ : ప్రమాదాలకు నిలయంగా టమోటా మార్కెట్ కూడలి మారుపేరుగా నిలిచింది. మదనపల్లి వాల్మీకిపురం గుర్రంకొండ మూడు పట్టణాలకు వెళ్లే మార్గాలు ఇక్కడ నుంచి ఏర్పడతాయి. అందులోనూ నిత్యం గ్రామాల నుంచి టమాటా మార్కెట్‌కు ట్రాక్టర్ లారీల ఆటోలలో రైతులు టమోటాలను తరలిస్తారు. అంతేకాకుండా అనేక రాష్ట్రాల నుంచి ఈ టమోటా మార్కెట్లో వ్యాపారస్తులు లారీలతో ఇక్కడకు తరలి వస్తుంటారు. ఇంతటి రద్దీ గలిగిన మార్కెట్ వాహనాలతో నిండి రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. అంతేకాకుండా మూడు మార్గాలు ఇక్కడ కలవడంతో వాహనదారులు వేగానికి హద్దులు లేకుండా వస్తూ ఉంటాయి. ఇక్కడ అనేక నిండు ప్రాణాలు గాలిలో కలిసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయినా అటు పోలీస్ సిబ్బంది ఇటు ఆర్ అండ్ బి అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం దారుణమని ప్రజలు వాపోతున్నారు. నిన్న జరిగిన ప్రమాదం 25 సంవత్సరాల యువకుడు బలి కావడమే దీనికి నిదర్శనం ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు దీనిపై స్పందించి తాగిన చర్యలు చేపట్టినట్లయితే నిండు ప్రాణాలు కాపాడు వారవుతారని మండలంలో చర్చనీయాంశంగా మారింది.

నల్లబల్లె వెంగమ్మ నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని అంకాలమ్మపేటకు చెందిన నల్లబల్లె వెంగమ్మ (85 సంవత్సరాలు) మంగళవారం నేత్రదానం చేశారు. ఈమె మరణించడంో ఆమె కుమారుడు నాగ భూషణ్ రెడ్డి, కోడలు నాగమణి,, మనువరాల్లు ఉమామల్లీశ్వరి, హేమలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు కబురు పంపారు. దీంతో టెక్నీషియన్ హరీష్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీలు మృతురాలి స్వగృహంలో పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్టు సేవాసమితి అధ్యక్షులు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరైనా మరణించినట్లు అయితే నేత్రదానం చేసేందుకు అంగీకారం తెలిపిన తరువాత 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

కళాశాల స్థలాన్ని వైకాపా నేతలు కబ్జా చేయాలను కోవడం దుర్మార్గం

కబ్జాకు పాల్పడిన వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

సిపిఐ నేత విశ్వనాథ్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని కలికిరి పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల స్థలాన్ని వైకాపా నేతలు ఆక్రమించుకోవాలనుకోవడం దౌర్భాగ్యం అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్, అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు కళాశాల స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ భూములు, కుంటలు, వాగులు, గుట్ట పరంబోగులు, చుక్కల భూములు ఆక్రమించుకున్నది చాలక.. ఆఖరికి భావితరాలకు ఉపయోగపడేటువంటి కళాశాల స్థలాన్ని కూడా ఆక్రమించుకోవాలను కోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణకు పాల్పడిన వారి పైన చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల స్థలాన్ని కాపాడుటకు జిల్లా సర్వోన్నత అధికారి చోరువు చేసుకొని నిధులు కేటాయించి ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇండ్ల పట్టాల పేరిట కోట్ల రూపాయల కళాశాల స్థలాన్ని ఎమ్మెల్యే అండదండలతో కళాశాల సిబ్బందిపైన, అడ్డుకోబోయిన విద్యార్థినిలపైన దౌర్జన్యం చేయడం సిగ్గుచేటన్నారు. అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాబోయే తరాల కోసం కళాశాల స్థలాన్ని సీపీఐ, ఏఐఎస్ఎఫ్ ఆ్వర్యంలో పోరాటాలు చేసే సాధించుకుంటామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు. లోకేష్ ప్రశాంత్ పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వస్త్రతోనే అభివృద్ధి-ఆదరించండి

విశాలాంధ్ర-పీలేరు: వైసీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరిగిందని ఆదరించాలని పీలేరు మండల వైసిపి కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ (షామియానా షఫీ), సర్పంచ్ జినత్ షఫీ అన్నారు. మంగళవారం పీలేరు పంచాయతీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో పీలేరు పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందిందన్నారు. నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు తోపాటు పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నదని అన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం, ఎక్కడా లేని విధంగా ఒక్క పీలేరు మండలంలోనే 12 వేల మంది లబ్ధిదారులకు కుల, మత, రాజకీయరహితంగా జగనన్న కాలనీలో ఇల్లు కేటాయించడం జరిగింది. పేద విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని నూతన సాంకేతికను జోడించి ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డ్స్ ద్వారా బోధించి నాణ్యమైన విద్య అందిస్తున్నారు. మరుగునపడ్డ గ్రామ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపి పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి తన సొంత నిధులతో మండలంలోని ఎన్నో గ్రామాలలో దేవాలయాలు, ఆర్ఓ ప్లాంట్లు నిర్మించారని అన్నారు. వారిచ్చిన మాటకు కట్టుబడి జీనత్ షఫీ కి సర్పంచ్ పదవికి అవకాశం ఇచ్చారని అన్నారు. జీనత్ షఫీ తన భర్త షేక్ షఫీ, కుమారుడు షేక్ జావీద్ సహకారంతో పీలేరు పంచాయతీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఏప్రిల్ నెలలో జరుగు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరొక్కసారి ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా, పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డిని గెలిపించి జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని ఎర్రగుడి పాలెంలో నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులను మంగళవారం వైసిపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పరిశీలించారు. పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. గడువు లోపు నిర్మాణ దశలో ఉన్న పనులన్నీ పూర్తిచేయాలని ఆయన గుత్తేదారులకు సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట కార్యక్రమం లో సివిల్ సప్లైస్ డైరెక్టర్ హల్ గంగాధర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,కౌన్సిలర్ పురుషోత్తం డేనియల్ , కౌన్సిలర్ కోడి రమణ,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి,మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్ ,వైసీపీ నాయకులు సూరి,కృష్ణమూర్తి,విజయ్ కుమార్,శంకర్,వెంకటస్వామి, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ లు పాల్గొన్నారు.

ఓటర్లను ప్రభావితం చేసేందుకు చీరల పంపిణీ సిగ్గుచేటు

చెత్తమీద పన్ను వేసే ఆలోచన జగన్ రెడ్డికు రావడం దురదృష్టకరం

నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పర్యటనకు అడుగడుగునా నీరాజనాలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఓటర్లను ప్రభావితం చేసేందుకు విలువలేని చీరలు పంపిణీ చేయడం సిగ్గుచేటని ప్రజలు, మహిళలు అసహించు కొంటున్నారని,రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి మరో మోసానికి తెర లేపున్నారని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వైసీపీప్రభుత్వంపై మండిపడ్డారు. ఆయన పీలేరు పట్టణం తిరుపతి రోడ్డులోని రజకుల కాలనీ, నాయి బ్రాహ్మణకాలనీ, విశ్వ బ్రాహ్మణ కాలనీల్లో టీడీపీ-జనసేన నాయకులతో కలిసి బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా తిరిగి టీడీపీ ప్రవేశ పెట్టనున్న పథకాలను వివరించారు.ఆయనకు బాజా భజంత్రీలు,బాణ సంచాలతో పలు చోట్ల ప్రజలు,మహిళలు అడుగడుగునా హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు.ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు భూ ఆక్రమణలు,అక్రమ ఇసుక, మైన్స్,చీప్ లిక్కర్ల తో వేల కోట్లు సంపాదించి ఓటర్లను కొనాలని చూస్తున్నారని ఆరోపించారు.వైసీపీ ఎంపీ,ఎమ్మెల్యేలు ఎన్ని ఎత్తులు,వేసిన జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మి ఓట్లు వేసి పరిస్థితి లేదని అన్నారు. వైసీపీ పరిపాలనలో కార్మికులకు పని ముట్లు లేవు,నిరుద్యోగులకు ఉద్యోగాల్లేవు, కార్పోరేషన్లలో నిధుల్లేవు,విద్యుత్,ఆర్టీసీ చార్జీలు,పెట్రోల్,డీజిల్ ధరలు విపరీతంగా పెంచి,ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేసే ఆలోచన జగన్ రెడ్డి కు రావడం రాష్ట్ర ప్రజల దురదృష్టమని అన్నారు. వ్యవస్థల్ని చెప్పు చేతల్లో పెట్టుకొని ప్రతిపక్షాలపై తీవ్ర ఇబ్బందులకు గురిచేసి అధికారుల్ని బలి పశువులు చేయడం తగదని అన్నారు.తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రంగాల వారీగా గుర్తించి అందరికి సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు.

మళ్లీ ఇంటింటా ఇందిరమ్మ రాజ్యం: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ ఇంటింటా ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగుల రమేష్, కె తిరుపాల్ రెడ్డి, శివ, బ్రహ్మం తెలియజేశారు. పులివెందులలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేయనున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తామని తెలిపారు. తమ పార్టీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటోందన్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో తాము షర్మిలా రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల ప్రాంతంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశామన్నారు. ప్రజలు కూడా ఒక్కసారి పునరాలోచించుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు.

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌కు జీవిత సాఫల్య పురస్కారం

విశాలాంధ్ర-మదనపల్లి : జాతీయస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ రీష చ్చర్స్ సొసైటీ మదనపల్లి పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకి చెందిన ప్రిన్సిపల్ డాక్టర్. కె. సతీష్ బాబు జీవిత సాఫల్య పురస్కారం "(ఏ లైఫ్ టైం అచీవ్మెంట్)అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ డాక్టర్. దీక్షితులు , పద్మా అవార్డు గ్రహీత డాక్టర్. అనగాని మంజుల మరియు రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ శ్రీ చక్రపాణి డాక్టర్ .సతీష్ బాబు దంపతులు ఇరువురిని పూల మాలలు, మెమెంటో శాలువాలతో ఘనంగా సత్కరించారు. సాంకేతిక విద్య పట్ల ఆయన నిబద్ధతకు భవిష్యత్తు ఇంజనీర్లను తయారు చేయుటలో ఆయన చూపిన శ్రద్ధ, సల్పిన కృషి ప్రశంసనీయమన్నారు. " 25" సంవత్సరాలు పైగా ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో ఆయన చేసిన పరిశోధనాత్మక అంతర్జాతీయ, జాతీయ ప్రచురణాలు, పేటెంట్స్ ఫండెడ్ రీసెర్చ్ ప్రాజెక్టులలో ఆయన కృషి గణనీయమైందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జీవిత సాఫల్య పురస్కారం " (లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు)" అందుకున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె. సతీష్ బాబు కళాశాల చైర్మన్ ఆర్. రామ్మోహన్ రెడ్డి , ప్రెసిడెంట్ ఎన్. నాగ మల్లారెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి వివిధ విభాగాధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థి గణం వారిని అభినందించారు.

నేడు సిపిఐ ఉమ్మడి కడప జిల్లా జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి టిడిపి విధానాలపై చర్చించి రానున్న ఎన్నికల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు నేడు రహమతియా ఫంక్షన్ హాల్ లో జరగనున్న సిపిఐ ఉమ్మడి కడప జిల్లా జనరల్ బాడీ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు జి ఈశ్వరయ్య హాజరుకానున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రకటనలో తెలిపారు.

పల్లం చెన్నయ్యను పరామర్శించిన బీజేపీ జగదీష్ స్వామి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని జనార్దన్ రెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న ఏపీయూడబ్ల్యూజే మండల నాయకులు ప్రముఖ పాత్రికేయులు పల్లం చందు తండ్రి పల్లం చెన్నయ్యను,భారతీయ జనతా పార్టీ రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామజగదీష్ స్వామి మంగళవారం పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం, ప్రమాదవశాత్తు పడి కాలు,చేతికి గాయమవడంతో శస్త్ర చికిత్స అనంతరం వారి స్వగృహంలో కుటుంబ సభ్యులతో ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సలహాల మేరకు మంచి పౌష్టికాహారం చేసుకుంటే తొందర్లో బాగవుతుందని అన్నారు.

టీడీపిలోకి 100 కుటుంబాల చేరిక

విశాలాంధ్ర -మైలవరం : వైసీపీ నుండి మంగళవారం సాయంత్రం 100 కుటుంబాలు జమ్మలమడుగు టీడీపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ లో చేరారు. అనంతరం మండలంలోని చిన్న కొమెర్ల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ టీడీపి లోకి రావడం సంతోషం అన్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాత్ రెడ్డి, సీనియర్ నాయకులు కాట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్, పొన్నతోట శ్రీనివాసులు,పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు , కొండయ్య యాదవ్,క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, దోడియం మల్లెల రవీంద్ర రెడ్డి,గణేష్ రెడ్డి, జనసేన పార్టీ నాగార్జున గారు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థుల చేతులలోనే దేశ భవిష్యత్తు

విశాలాంధ్ర-గాలివీడు: రాబోయే కాలంలో దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉన్నదని మహదేవ్ పల్లి నరసింహారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్,అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గత వారం క్రితం పోటీ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలల వారీగా ప్రథమ, ద్వితీయ స్థానం వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు, అనంతరం విద్యార్థుల భవిష్యత్తు గురించి త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు పేదవారని, వారు ప్రతిరోజు కష్టపడి సంపాదించిన డబ్బులతో చదివిస్తున్నారని కావున వారి కష్టాన్ని విద్యార్థులు ఒమ్ము చేయరాదని పేర్కొన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతినిత్యం చదువు పైన శ్రద్ధ వహించి మంచి మార్కులు సాధించి పాఠశాలతో పాట తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. చదువుల తల్లిని నమ్ముకున్న వారు ఎంతో గొప్పవారు అయ్యారని ఇందుకు ఉదాహరణ ఏపీజే అబ్దుల్ కలాం అని గుర్తుకుచేశారు. అనంతరం పోటీ పరీక్షల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పబ్లిక్ పరీక్షలలో అవసరమయ్యే మెటీరియల్స్ ను అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్స్ సమస్యలు పరిష్కరించాలి:ఏఐటీయూసి

డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్స్ (పారిశుధ్య కార్మికులు) సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆయా స్విపర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవార స్థానిక డీఈఓ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ.బాదుల్లా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల పైబడి ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ పనులు చేయించుకుంటూ గౌరవ వేతనం 6000/- రూపాయలు మాత్రమే చెల్లిస్తూ ఆయాలుగా సంబోధిస్తున్నదని తెలిపారు. ఆయాలుగా స్కూలు తెరిచినప్పుడు నుంచి మూగిసే వరకూ స్కూల్లో ఉండి అన్ని పనులు చేస్తున్నారు కావున పారిశుద్ధ్య కార్మికులు గానైనా గుర్తించి కనీస వేతనం 21000/- వేలు ఇవ్వాలని లేనిపక్షంలో 108 జి.ఓ ప్రకారం 11,500/- అయినా ఇవ్వాలని కోరారు. గత 11 నెలలుగా రాగిజావ, గుడ్లు ఉడకబెట్టిన డబ్బులు సైతం చెల్లించకుండా తీవ్రమైనటువంటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనితక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రాజకీయ వేధింపులు ఆపాలని అమ్మఒడి నిధుల నుండి కాకుండా ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని, నెల నెల వేతనాలు అందేటట్లు చూడాలన్నారు ఇవ్వాలి. విద్యార్థుల సంఖ్య అణుగుణంగా ఆయాల సంఖ్యను పెంచాలని,స్కూల్ విలీనంలో ఆయాలకు ఇంకొక్కచోట పనిని కల్పించాలి. నీటి సౌకర్యం లేనిచోట నీటి సౌకర్యం కల్పించాలి. నాడు నేడు పనుల నుండి విముక్తి అయాలకు కల్పించాలి. ఒకసారి ఆయాగా నియమించిన తరువాత ఎటువంటి పరిస్థితులలో తొలిగించరాదన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు యస్.చాంద్ బాష, నగర కార్యదర్శి మద్దిలేటి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లింగన్న, స్కూల్ స్వీపర్స్ మంజుల,భారతి,నాగలక్ష్మి గౌసియా,సాదికం,చిన్న సుబ్బమ్మ,శాంత తదితరులు పాల్గొన్నారు.

బిసి భవనానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణంలోని సిద్ధవటం రోడ్డు నందు గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మంగళవారంనిరసన కార్యక్రమం ప్రజా సంఘాల ఆధ్వర్యాన నిర్వహించడమైనది. ఈ సందర్భంగా పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలు వేసి పూలే మహాత్మునికి బద్వేల్ పట్టణంలో బీసీ భవనానికి ప్రభుత్వ స్థలం ఇప్పించవలసినదిగా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జాతీయ బి.సి సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ ఎంతో కాలంగా జనాభాలో సుమారు 50 శాతం పైగా వున్న 139 కులాల వెనుకబడిన తరగతుల వారు బద్వేలు పట్టణంలో సమావేశములు చిన్న శుభకార్యములు చేసుకొనుటకు అనువైన ప్రభుత్వ స్థలం ఇవ్వమని అడుగుతున్నా నేటికి అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం బి.సి ల సంక్షేమం పట్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నిరసన తెలియచేస్తున్నాము. ప్రజా ప్రతినిధులు కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు సాహితీ పీఠం అధ్యక్షులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు బద్వేల్ పట్టణంలో పూలే బి.సి భవనానికి స్థలం ఏర్పాటుచేసి వారి న్యాయమైన కోరిక నెరవేర్చాలని అన్నారు. బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బీసీ రమణ మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ భవనానికి స్థలం మున్సిపాలిటీ స్వాధీనములో ఉన్న స్థలాన్ని కేటాయించమని రిజర్వేషన్ల ద్వారా అయిన బి.సి మునిసిపల్ కౌన్సలర్లు నోరుతెరిచి మాట్లాడి సాధించాలన్నారు. అలా చేయని ఎడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ ప్రభుత్వానికి అధికారులకు బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధిని శంకిస్తూ మేము రాష్ట్రమంతా తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు పిచ్చయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బయ్య యాదవ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యు.రమణ బలిజ సంక్షేమ సంఘం నాయకులు నరసింహులు, పూలే ఆశయ సాధన సమితి నాయకులు కత్తి బ్రహ్మయ్య ,దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నయ్య ,బీసీ సంక్షేమ సంఘం అట్లూరు మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆంజనేయులు, ఆవాజ్ కమిటీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు యస్.ఎ సత్తార్,షేక్ అన్వర్ భాష,మస్తానయ్య,రజక సంఘం నాయకుడు వెంకటరమణ,చేనేత కార్మికసంఘం నాయకులు కేతినేని శివకేశవ, దళిత సంఘాల నాయకులు ఒ.యస్.వి ప్రసాద్,వెంకటరమణ, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పడిగే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్ రాజుకు సన్మానం

విశాలాంధ్ర-రామాపురం : స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆర్ట్ మాస్టర్ గా పనిచేస్తున్న ఆనంద్ రాజుకు సర్ సివి రామన్ అకాడమీ హైదరాబాద్ వారు ఆదివారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్‌లో ఉగాది పురస్కారాలు పురస్కరించుకొని స్వర్ణ కంకణం తొడిగి చిత్రకళాబ్రహ్మ బిరుదును ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తోటి ఉపాధ్యాయులు సిబ్బంది ఆయనను అభినందించారు.

శ్రీశైలానికి పాదయాత్ర

విశాలాంధ్ర - కమలాపురం : నగరానికి చెందిన నూక రెడ్డి సుధాకర్ రెడ్డి ఈనెల మహాశివరాత్రి పండుగను పునస్కరించుకొని స్థానిక పాతాళ సోమేశ్వర స్వామి ఆలయంలో పూజలు అనంతరం శ్రీ శైలానికి పాదయాత్రగా మంగళవారం బయలుదేరి వెళ్లాడు. సుమారు 250 కిలోమీటర్ల దూరం ఉన్న శ్రీశైలం 8వ తేదీ చేరుకుంటామన్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా సకల ఆనందాలతో ఉండాలని పాదయాత్ర చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతకుముందే పాదయాత్ర నిర్వహిస్తున్న వ్యక్తికి నగరంలోని ప్రముఖులు

పటిష్ట బందోబస్తు నడుమ గంగమ్మ జాతర

చాందిని బండ్లు ఏర్పాటుకు పోలీసుల అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఈ నెల 10, 11, 12వ తేదీలలో ముదు రోజుల పాటు జరగబోవు గంగమ్మ జాతరను పటిష్ట బందోబస్తు నడుమ నిర్వహించనున్నట్లు లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్ గంగనాథ్‌బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ విష్ణువర్ధన్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ అమ్మవారికి చాందిని బండ్లు మొక్కుబడి ఉన్నవారు ముందుగా లక్కిరెడ్డిపల్లె పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. చాందిని బండ్ల ఎత్తు పది అడుగుల లోపే ఉండాలన్నారు. చాందిని బండ్లు ముందు అశ్లీల నృత్య ప్రదర్శనలు, రికార్డింగ్ డాన్సులు, మైకు, సౌండ్ బాక్సులు పెట్టకూడదన్నారు. జాతరకు వచ్చే భక్తులు కుటుంబ సమేతంగా వారి వారి వాహనాలలో జాగ్రత్తగా జాతరకు చేరుకోవాలని అన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని దొంగతనాలు, మద్యం విక్రయాలు, జూదాలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైవియూలో ఘనంగా ఉర్దూ భాష దినోత్సవం

విశాలాంధ్ర-కడప వైవీయూ : తీయని భాష సుందర భాష ఉర్దూ అని, ఈ మాధ్యమం చదివే వారికి అవకాశాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని వైవియూ పి.జి.కళాశాల బాధ్యత ప్రధాన ఆచార్యులు పి.ఎస్ షావల్లి ఖాన్ అన్నారు. వైవియూలోని హ్యూమానిటీస్ బ్లాక్‌లో ఉర్దూ శాఖ మంగళవారం ఉర్దూ దినోత్సవాన్ని ఆ శాఖ అధిపతి ఆచార్య కె. రియాజునిసా అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ పీజీ కళాశాల భాధ్య ప్రధానాచార్యులు పిఎస్ షావల్లి ఖాన్ మాట్లాడుతూ ఉర్దూను అభ్యసించే వారికి వేమన విశ్వవిద్యాలయం ఒక చక్కటి వేదిక అన్నారు. ఉర్దూ శాఖ శాఖ అభివృద్ధికి అందరి సహకారం ఉందని తెలిపారు. భాషా సంస్కృతి చారిత్రక నేపథ్యం ప్రస్తావించారు. ఉర్దూ మధ్యమంలో చదివినప్పటికీ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్, జూనియర్ కాలేజ్, ఏపీపీఎస్సీ యూపీఎస్సీ వంటి పరీక్షలు రాసి పొద్దుగాల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చన్నారు. హ్యూమానిటీస్ డిన్ ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అరబిక్, పర్షియన్, తుర్కీ భాషల నుంచి ఉర్దూ భాష పుట్టిందన్నారు. చరిత్ర శాఖ ఆచార్యులు కంకణాల గంగయ్య మాట్లాడుతూ మధ్యయుగంలో ఉర్దూ ప్రాధాన్యత పెరిగిందని చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. స్టూడెంట్స్ వెల్ఫేర్ డిన్ ఆచార్య పుత్తా పద్మ, ఉర్దూ శాఖ అధిపతి ఆచార్య కె. రియాజ్ జున్నిసా మాట్లాడుతూ క్రమక్రమంగా ఉర్దూ భాష విలువ ప్రాముఖ్యత పెరుగుతోందన్నారు. ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారిని కీర్తించారు. ఉర్దూ భాషా దినోత్సవం సందర్భంగా పలు పోటీలు నిర్వహించి విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో తెలుగు శాఖ ఆచార్యులు పి రమాదేవి, పార్వతి, ఉర్దూ శాఖ అధ్యాపకులు డా.ఖాజాపీర్, సర్దార్ ఖాజమైనుద్దీన్, డాక్టర్ నజీమున్నీసా, రెహనా పర్వీన్, సయ్యద్ ఇంతియాజ్ అహ్మద్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

16వ వార్డులో ఎమ్మెల్యే విసృత ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులోని మోడంపల్లెలో కౌన్సిలర్ మోపూరి రేవతి, భర్త శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లుతో పాటు ఆయన సతీమణి రాచమల్లు రమాదేవిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు వార్డులోని ప్రతి ఇంటికి వెల్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్ధించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ తమ వైకాపా ప్రభుత్వంలో మీ కుటుంబానికి మేలు జరిగిఉంటేనే తనను ఆశీర్వదించి ఓటు వేయాలన్నారు. మున్సిపల్ నిధుల ద్వారా స్థానిక కౌన్సిలర్ రూ.2కోట్ల పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, వరికూటి ఓబుల్‌రెడ్డి, వైకాపా నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటి మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డితో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నిత్యపూజ కొనలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన
స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ



విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నిత్యపూజయ్య స్వామి శివరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం బందోబస్త్ ఏర్పాట్లపై స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ జి. వెంకట్రాముడు పరిశీలించారు. ఈ నెల 8న శివరాత్రి పర్వదినం నేపథ్యంలో సిద్దవటం మండలంలోని నిత్యపూజ కోనను జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్ ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ జి. వెంకట్రాముడు సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పోలీసులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ క్వార్టర్స్ స్థలాన్ని పరిరక్షించాలి:సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఇటీవల జిల్లా పరిషత్తు క్వార్టర్స్ తొలగించి చదును చేయడంపై అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా పరిషత్ స్థలాలను పరిరక్షించాలని మంగళవారం స్థానిక క్వార్టర్స్ స్థలాన్ని పరిశీలించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో లీజుల పేరుతో తీసుకున్న ప్రభుత్వ స్థలాలు ఇప్పటికే అన్యాక్రాంతమయ్యాయినారు. రానున్న రోజుల్లో ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం సెంటు జాగా కోసం అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఇటీవల జిల్లా పరిషత్తు అధికారులు పాలకవర్గం ఇదివరకు ఉన్న నిర్మాణాలను తొలగించి స్థలాలను కొంతమంది వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా ప్రైవేటు వ్యక్తులకు ఎలాంటి నోటిఫికేషన్లు లేకుండా కట్టబెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. కలెక్టరేట్కు కూతవేటు దూరంలో ఇన్ని ఘటనలు జరుగుతున్నా కలెక్టరు స్పందించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా పరిషత్ చేపట్టిన నిర్మాణ పనులపై, స్థలాల కేటాయింపులపై సమగ్ర విచారణ జరిపించాలని లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సహాయ కార్యదర్శి కేసీ బాదుల్లా, పి మల్లికార్జున, వలరాజు, లింగన్న, రామ్మోహన్ రెడ్డి, నాగేంద్ర, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భూహక్కు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ నియోజకవర్గం బి.కోడూరు మండలం మాధవరాయవుని పల్లెలో వై.యస్. ఆర్ 138 జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష స్వమిత్వ ఆస్తి యాజమాన్య ధ్రువ పత్రాలను మరియు సిసి రోడ్లను 27 లక్షలతో, ఆర్వో ప్లాంట్ ను 5 లక్షలతో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త మరియు బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, ఎంపీపీ కోడూరు చెన్నమ్మ, పాయలకుంట్ల సర్పంచ్ ముక్కుమాల నరసమ్మ మండల్ నాయకులు వెంగళ యోగానంద రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాధవరెడ్డి, వైస్ ఎంపీపీ శేఖర్ రెడ్డి, లక్ష్మీ నర్సారెడ్డి, పిచ్చిరెడ్డి, సుబ్బారెడ్డి ,మునిరెడ్డి, ఎమ్మార్వో మహేశ్వరి, డీఈ నాగరాజు, ఎంపీడీవో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కడప లోక్‌సభ నుంచి డాక్టర్ కుంచం పోటీ

విశాలాంధ్ర-పులివెందుల: రాగల ఎన్నికల్లో కడప లోక్‌సభ స్థానం నుంచి రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు, సేవారత్న, కృసిమిత్ర డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి పోటీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా అలాగే సీమ ప్రాంతం పారిశ్రామికీకరణ దిశగా అడుగులు వేయాలన్నదే తమపార్టీ సిద్ధాంతమన్నారు. విభజన సందర్భంగా రూపొందించిన కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసుకోవాలన్నది తమ ప్రధాన కర్తవ్యమన్నారు. ఖాయిలాపడిన పాలకేంద్రం, చెన్నూరు చక్కెర పరిశ్రమ వంటి వాటిని పునరుద్దరించాలన్నదే తమ చిరకాల ఆకాంక్ష అన్నారు. రాయలసీమ బిడ్డల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. కార్మిక, కర్షక జీవితాలు వెలుగు చూసేందుకు రాయలసీమ రాష్ట్ర సమితి కృషి చేస్తుందన్నారు. కడప లోక్‌సభ నుంచి పోటీచేస్తున్న సందర్భంగా ప్రజలు కూడా కాస్త ఓపిగ్గా అలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బిజెపి మైనార్టీ, బీసీలు మాత్రమే కాకుండా హిందువులతో పాటు భారతీయులందరినీ మోసం చేసిందన్నారు. బిజెపి రాయలసీమ ద్రోహి అన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక బిల్లులు, ప్రజా వ్యతిరేక బిల్లులను ప్రవేశపెట్టి, భారతదేశ సమగ్రతకు ఆటకంగా మారిందన్నారు. చాలా కాలం నుంచి అసమర్ధ పాలన వల్ల రాయలసీమ వాసుల లక్ష్యం నెరవేరలేదన్నారు. సీమ అభివృద్ధికి బాటలు వేయాలన్న సంకల్పంతో తాను లోక్‌సభ అభ్యర్థిగా బరిలో దిగుతున్నానని తెలిపారు. కావున సీమ ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి తమను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని కుంచం కోరారు.

ఓటే వజ్రాయుధం :డిఎస్పీ

విశాలాంధ్ర -చెన్నూరు : మీరందరూ వేసే ఓటు వజ్రాయుధమని, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కడప డిఎస్పి ఎస్ఎండి షరీఫ్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పొరుషాలకు పోయి కొట్లాటలు పడకుండా ఉండాలని పేర్కొన్నారు. కక్షలు కర్పణ్యాలకు పోతే మీ జీవితం నాశనం అవుతుందని అలాగే సాయంత్రం వేళల్లో కబుర్లు చెప్పుకునే సమయంలో రాజకీయాలు మాట్లాడుకోకుండా గ్రామానికి సంబంధించిన విషయాలు మాట్లాడుకుంటే బాగుంటుందని తెలిపారు. సోదర భావంతో మెలగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రకాష్ బాబు, వీఆర్వో వెంకటసుబ్బయ్య, ఏఎస్ఐ ఆంజనేయులు, జాకీర్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముమ్మరంగా బాబు షూరిటీ
భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలో ముమ్మరంగా కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి ఆధ్వర్యంలో బుధవారం మారుతి నగర్, అల్మాస్ పేట తదితర ప్రాంతాలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి యువత ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి మాట్లాడుతూ నాలుగు కూడళ్ళు నాలుగు రోడ్లు వేసి, నగరం అంతా అభివృద్ధి చేశామని ఆ పార్టీ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.